కర్నూలు | నంద్యాల
వార్త
18 అక్టోబర్ , 2024 శుక్రవారం పేజీలు 4

రామాయణంలో మహాకావ్యాలను ఆదర్శంగా తీసుకోండి-కలెక్టరు

నంద్యాల,అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి

వాల్మీకీ రచించిన రామాయణ మహాకావ్యాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి పేర్కొన్నారు. గురువారము వాల్మీకీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టనంలోని ఆర్మీ బస్టాండు సమీపములో ఉన్న మహాకవి వాల్మీకీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాల్లు అర్పించారు. ఇందులో మున్సుపల్ చైర్మన్ మాబున్నీసా కమీషనరు నిరంజన్‌రెడ్డి జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అదికారి ముస్తఫాఅమ్మద్ తదితరులు వాల్మీకీ విగ్రహానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భముగా కలెక్లరు మాట్లాడుతూ రాష్ట్ర

ప్రభుత్వం అదేశాల మేరకు వాల్మీకీ జయంతి ని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. జిలాల్ల వెరుకబడిన సంక్షేమ శాఖ అద్వర్యంలో వాల్మీకీ జయంతిని అందరి సమక్షంలో నిర్వమించేకోవడము సంతోషముగా ఉందన్నారు. కుటుంబం ఎలా ఉండాలి, సత్పవర్తనతో ఎలా మెలగాలి,సమాజం ఒక సన్మార్గంలో నడవడానికి ఎటువంటి అచరణలు ఉన్నాయన్న విషయాలు రామాయణంలో చ క్కగా ప్రసు ్పటించారని వీటిన్నింటిని అదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టరు సూచి ంచారు. వాల్మీకీ జనయంతిని పురస్కరించుకుని దేశమంతా రామాయణం లోనిశ్లోకాలను పఠిస్తూ శోబాయాత్ర నిర్వహించుకోవడము సంతోషదాయకంగా ఉందని కలెక్టరు అన్నారు.

ఈతరం వారు వాల్మీకీ మహర్షి.. జీవిత చరిత్రను తెలుసుకోండి

నంద్యాల, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి

ఈ తరము వారు నాటి వాల్మీకి మహర్షి జీవితాన్ని తెలుసుకుని మసలుకోవాలని జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రానా చెప్పారు.గురువారము స్థానిక జిల్లా పోలీసులు కార్యాలయంలో ఘనంగా వాలీ ఓమకీ మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకీ మహర్షి చిత్రపటానాకి యస్‌పి పూలమాల వేసి నివాల్లు అర్పించారు. నంద్యాల జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో వాల్మీకీ జయంతి వేడుకలు యస్‌పి నేతృత్వం లో నిర్వహించారు. యస్‌పి మాట్లాడుతూ ఎందరో మహాను బావులు జన్మించిన పుణ్యభూమి బారత దేశంఈ తరం వారు వాలీ ఓమకీ మహర ఇశ లాంటి మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోడము ద్వారా స్పూర్థి పొంది వారి మార్గంలో పయ నించడము ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయసముగా సాదించగలుగుతారని చెప్పారు. అలాంఒటి ఓ మహనీయుడు వాల్మీకీ మహర్షిఅని నేడు అయన జయంతిని మనందరము జరుపుకుంటున్నామని చెప్పారు. వాల్మీకీ మహర్షి గొప్ప మాన వతా విలువలను ఉన్నతమైన అదర్వ బావాలను బోదించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి సమాజానికి అందించిన వాల్మీకీ మహర్షి చూపిన దారిలో మనందరము నడువాలని కోరారు. వాల్మీకీ మహర్షిని స్మరించుకొంటూ అందరికి అదర్శంగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్‌పితో పాటు అర్ముడు రిజర్వు డియస్‌పి శ్రీనివాసులు అర్‌ఐ మంజూనాదు నాగభూషనము సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సరిగాలేక విద్య వైద్య రవాణాకు.. తీవ్ర ఇబ్బందులు

- స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైన రోడ్డుకు నోచుకోని గ్రామాలు

నాగరకన్వి, వన్నూరు, వన్నూరు కొట్టాల గ్రామాల్లో రోడ్లు సరిగాలేక విద్య, వైద్యం రవాణాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినా మా గ్రామాలు రోడ్డుకు నోచుకోలేదని ఎన్నిసార్లు అధికారులు, నాయకులకు విన్నవించుకున్నా.. పట్టించుకున్న నాథుడే లేరని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమం గ్రామాలకు మహర్ధశ పుంజుకుంటుందని ఈ మహర్ధశ తమ తమ గ్రామాలకు ఎప్పుడు వస్తుందో తెలియదని ఆయా గ్రామాల ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. తాతల కాలం గడిచిపోయినా ఎవరు కూడా ఈ గ్రామాలకు ఎర్రబస్సు వచ్చింది చూడలేదని అసలు రోడ్డులేకపోతే ఎర్రబస్సులు ఎలా వస్తాయని.. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హోళగుంద, అక్టోబర్17, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రానికి 130కిలోమీటర్ల దూరంలో ఉన్న హోళగుంద మండలంలో మారుమూల గ్రామీణ ప్రాంతమైన నాగరకన్వి, వన్నూరు, వన్నూరు కొట్టాల 8కిలో మీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. ఈ గ్రామాల్లో పేరుకే రోడ్లు ఉన్నా ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో ఎవరికైనా అత్యవసరమైన ఆరోగ్య సమస్యలు ఎదురైతే ప్రాణాలు వదిలేయాలే తప్ప మరేమిచేసేది లేదని గ్రామంలో రోడ్డు సరిగాలేక అంబులెన్స్, గర్భిణీ స్త్రీలు, గుండెపోటుకు గురైన వారు, చిన్న పిల్లలు, పాము లాంటి విషపురుగు కాటుకు గురైన వారిని అత్యవసరంగా పట్టణాలకు తీసుకువెళ్లాంటే రోడ్డు సరిగాలేకపోవడంతో అవి సమయానికి చేరుకోలేక చాలాసార్లు ప్రాణనష్టం జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. దీని పై గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులకు, రాజకీయ నాయకులకు విన్నవించుకున్నా ఎవరు కూడా పట్టించుకోలేదని ఈ రోజు రేపు చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప పనులు చేయడంలేదన్నారు. రోడ్లు సరిగాలేక గ్రామాల్లోని పాఠశాలల్లో ఐదవ తరగతి వరకు చదివిన విద్యార్థులు పై తరగతుల కోసం కిలోమీటర్ల కొద్ది నడవాల్సి రావడంతో చదువును మధ్యలోనే ఆపివేసి తమ తమ పొలాల్లో పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నరన్నారు. ఈమధ్య కాలంలో ఆడ పిల్లలకు రక్షణ కరువై విద్యార్థులు చదువును అర్ధాంతరంగానే మానిపిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లల్లో మొకాళ్ల లోతు గుంతలు ఉండడాన్ని చూసి ఏ ఆటో తదితర వాహనాలు తమ గ్రామాల్లోకి రావడంలేదని వారు తెలుపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేయించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అనంతరం గ్రామంలో పల్లె పండుగ పేరుతో ప్రజల అవసరాలు తీర్చేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఈ గ్రామాల ప్రజలు ఎంతో ఆశ పెట్టుకున్నరన్నారు. ఈ గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం హోళగుంద నుండి వన్నూరు కొట్టాల వరకు గురువారం భూమిపూజ చేయడంతో వన్నూరు గ్రామంలో గ్రామస్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మిగిలిన గ్రామాల్లో కూడా రోడ్లు వేయాలని లేకపోతే రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆ గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

అకాలవర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న

కొత్తపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్తః

అకాలవర్షంతో రైతులకు నష్టం తప్పట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో కన్నీరుమున్నీరవు తున్నారు. కొత్తపల్లి మండలంలోని ముసలి మడుగు, పెద్ద గుమ్మడాపురం, ఎదురుపాడు, ఎం లింగాపురంలలో అరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుపాడు గ్రామంలో ధను ం జయగౌడ్ అరబెట్టిన తొమ్మిది ట్రాక్టర్ ట్యాలీల మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తుతున్నాయని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

నందికొట్కూరులో.. భారీ వర్షం..!

నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

నందికొట్కూరులో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురియడంతో పలు కాలనీల రహదారులన్నీ జలమయం అయ్యాయి. ముఖ్యంగా నంద్యాల రహదారిలో ఉన్న పొలాల్లోని వరద నీరు అంతా పట్టణంలోని మారుతీనగర్, హాజీనగర్, సాయిబాబపేటలోకి రావడంతో రహదారులు వరద నీటితో పోటెత్తాయి. మారుతీనగర్‌లోకి వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా తయారైంది. పొలాల నుంచి వచ్చే వరద నీరు వెళ్లేందుకు గతంలో ఏర్పాటు చేసిన ప్రధాన కాలువ అక్రమణకు గురై అందులో పలు నిర్మాణాలు చేపట్టడంతో కాలువ కుచించుకుపోవడంతో సమస్య తీవ్రమైంది. భారీ వర్షాలు కురిసినప్పుడంతా మారుతీనగర్, హాజీనగర్, సాయిబాబపేటలో సమస్యలు తలెత్తడం, అధికారులు, నాయకులు పర్యటించి సమస్య పరిష్కరిస్తామనడం షరామామూలే అయింది. వరద నీరు ఎటూ వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో కాలనీల్లోకి వచ్చి చేరుతుంది. సాయిబాబపేట, చెంచుకాలనీలను సైతం వరదనీరు ముంచెత్తుతుంది. ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారిలో సైతం వర్షపునీరు భారీ ఎత్తున ప్రవహిస్తుండడంతో అసుపత్రికి వెళ్లే రోగులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వరదనీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అయా కాలనీలవాసులు కోరుతున్నారు. సాయిబాబపేటలో ఒకరి ఇంట పెళ్లి ముహూర్తం ఉండడంతో చిన్నపాటి కాలువను తలపిస్తున్న వర్షం నీటిలోనే పాలకొమ్మకు వెళ్లడాన్ని అందరూ వింతగా తిలకించారు.

ఆలూరు ప్రభుత్వాసుపత్రిలో వసతులు కరువు

- కరెంట్ పోతే బాలింతలు పేషెంట్లకు ఇబ్బందులు తప్పవు
- సిబ్బంది పై రోగుల బంధువుల ఆగ్రహం

ఆలూరు రూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:

ఆలూరు ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాలులేక రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకసారి కరెంట్ పోవడంతో ఇటు బాలింతలు, ఇతర రోగులు, చిన్న పిల్లలు ఫ్యాన్లు తిరగకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జనరేటర్ ఉన్నా అది మరమ్మతులు చేయించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. పేరుకే 30 పడకల ఆసుపత్రి అని కాని ఇక్కడ మౌలిక వసతులులేక రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే గంట నుండి రెండు గంటల వరకు విద్యుత్ పోతుండడంతో ఇటు చిన్నపిల్లలు అటు రోగులు ఉక్కపోతతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఆసుపత్రిలో కనీస వసతులు కూడా లేకపోవడంతో వైద్య సిబ్బంది రోగుల బంధువులు విరుచుకుపడుతున్నారు. ఆసుప్రతిని అభివృద్ధి చేస్తామని చెబుతూ నిధులు లేవని చెబుతూ కాలం వెల్లదీస్తున్నారు. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.



మహర్షి వాల్మీకి ఆదర్శం : జిల్లా కలెక్టర్

: రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు

కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

ఆది కావ్యం రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు..గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేటగాడైన రత్నాకరుని నుండి మహర్షి వాల్మీకి గా మారిన తీరును వివరించారు. వారి జీవిత చరిత్ర ఆధారంగా ఏ పని చేయాలి, ఏ పని చేయకూడదని తెలుస్తుందన్నారు.. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అని లోకానికి చాటి చెప్పారని, రామాయణ మహా కావ్యం ద్వారా ధర్మబద్ధంగా ఎలా జీవించాలి అని మానవాళికి మార్గదర్శనం చేసిన ఆది కవి మహర్షి వాల్మీకి అని కలెక్టర్ కొనియాడారు.. వారిని గురువుగా, ఆదర్శంగా తీసుకుని మనం కూడా ఇతరులకు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రబుత్వం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోనేదన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించాలని, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయాలని తదితర విషయాలను ప్రస్థావించారని, జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పరిధిలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను ప్రబుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు..

పత్తికొండ శాసనసబ్యులు కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. మహర్షి వాల్మీకి రామాయణం ద్వారా నిర్దేశించిన ధర్మ మార్గంలో నడవాలని తెలియజేశారు. . వాల్మీకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రబుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని పేర్కొన్నారు .జిల్లా హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్

మహేష్ నాయుడు, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, నాయ కులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,కుబేర స్వామి, సత్రం రామకృష్ణ, నక్కమిట్టల శ్రీనివాసులు, గడ్డం రామకృష్ణ, వినోద్ కుమార్‌లు తదితరులు మాట్లాడుతూ వాల్మీకులు చైతన్యం పొంది, బాగా చదువుకుని, ఆర్థికాభివృద్ధి సాధించాలని, వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా సంఘాల నాయకులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు .అనంతరం అంతర్జాతీయ పారా ఒలింపిక్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన రామాంజనేయులు, నేషనల్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరేశ్‌ను జిల్లా కలెక్టర్, పత్తికొండ శాసనసబ్యులు తదిత రులు సత్కరించారు.అంతకుముందు గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి జిల్లా కలెక్టర్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, బిసి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ ముంతాజ్, ఏపి సివిల్ సప్లైస్ డైరెక్టర్ మహేష్ నాయుడు, ఏపిఎస్ట్రక్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, సహాయ కార్మిక శాఖ అధికారి సాంబశివరావు, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ్మనాయుడు, బేతం కృష్ణుడు, కుబేర స్వామి, బాల సంజన్న, సత్రం రామకృష్ణుడు, గిడ్డియ్య, జె.శ్రీనివాసుల నాయుడు, ప్రొ.హనుమంతప్ప, జ్ఞానేశ్వరమ్మ, నక్కలమిట్ట శ్రీనివా సులు, గడ్డం రామకృష్ణ, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సాంబశివ రావు, వినోద్ కుమార్, రామచంద్రనాయుడు, మండ్ల శేఖర్, రవిశంకర్ నాయుడు, చౌడప్ప నాయుడు, శ్రీనివా ాస నాయుడు, వీరాంజనేయులు, బత్తుల లక్ష్మీకాంతయ్య, దేవపూజ ధనుంజయచారి, మల్లికార్జున నాయుడు బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

కైపలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి
- పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే తేదేపా లక్ష్యం
- గత వైకాపా హయాంలో పంచాయతీరాజ్ వ్యసవ్థ నిర్వీర్యం - మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:

బనగానపల్లె మండలంలోని కైప గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపా యాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ పనులు ప్రారంభించారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు కైప రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజులకే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అందులో భాగంగానే పింఛన్లను అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.7వేలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతినెల 1వ తేదిన పింఛన్లను లబ్దిదారుల ఇళ్ల వద్దనే అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో తేదేపా ప్రభుత్వం రాకతో పంచాయతీరాజ్ వ్యవస్థకు తిరిగి మహర్ధశ వచ్చిందన్నారు. గడిచిన ఐదు

సంవత్సరాల్లో వైకాపా ప్రభుత్వ హయాంలో పంచాయ తీరాజ్ వ్యవస్థకు ఎలాంటి నిధులు విడుదల చేయ కుండా గ్రామాల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలను కల్పించ కుండా నిర్వీర్యం చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. కావునా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్రంలో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే బనగానపల్లె పట్టణంలో రోడ్ల నిర్మాణాలను ప్రారంభించా మని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అలాగే ఆర్‌అండ్‌బీ రోడ్లను కూడా పూర్తి చేస్తామన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీల్లో భాగంగా రానున్న దీపావళికి అర్హులైన ప్రతిఒక్కరికి ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే సూపర్‌సిక్స్ లోని హామీలను దశల వారిగా నెరవేరుస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ రా ష్ట్రంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు పోవడం జరుగు తుందని ఆయన తెలిపారు. అయితే వైకాపా నాయకులు సూపర్‌సిక్స్ హామీలను నెరవేర్చడంలేదంటూ ప్రశ్నించడం సరికాదన్నారు.పంచాయతీ, రెవెన్యూ, వివిధ శాఖల అది .కారులు, సిబ్బంది, జనసేన, టీడీపీ నాయకులు, కార్య కర్తలు, కైప గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు ప్రభుత్వాసుపత్రిలో వసతులు కరువు

- కరెంట్ పోతే బాలింతలు పేషెంట్లకు ఇబ్బందులు తప్పవు
- సిబ్బంది పై రోగుల బంధువుల ఆగ్రహం

ఆలూరు రూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:

ఆలూరు ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాలులేక రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకసారి కరెంట్ పోవడంతో ఇటు బాలింతలు, ఇతర రోగులు, చిన్న పిల్లలు ఫ్యాన్లు తిరగకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. జనరేటర్ ఉన్నా అది మరమ్మతులు చేయించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. పేరుకే 30 పడకల ఆసుపత్రి అని కాని ఇక్కడ మౌలిక వసతులులేక రోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే గంట నుండి రెండు గంటల వరకు విద్యుత్ పోతుండడంతో ఇటు చిన్నపిల్లలు అటు రోగులు ఉక్కపోతతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఆసుపత్రిలో కనీస వసతులు కూడా లేకపోవడంతో వైద్య సిబ్బంది రోగుల బంధువులు విరుచుకుపడుతున్నారు. ఆసుప్రతిని అభివృద్ధి చేస్తామని చెబుతూ నిధులు లేవని చెబుతూ కాలం వెల్లదీస్తున్నారు. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.

ఇంకొక్క రోజులోనే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం : ఎమ్మెల్యే బుడ్డా

: శ్రీశైలం నియోజకవర్గంకు 19 కోట్లు ఖర్చుపెట్టుతున్నాం

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్17, ప్రభాతవార్త

ఏన్.డి.ఏ కూటమీ ఏర్పడిన తరువాత గడచిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అబివృద్ధిపై పరుగులు పెడుతుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి గురువారంనాడు పల్లే పండుగలో స్పష్టం చేసారు.భూమి పూజా కార్యక్రమంనకు వచ్చిన ఏమ్మేల్యేకు ప్రజలు జననీరాజనం పలికి,పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సత్కరించారు.తదపరి నుండిపెంటలో వెష్ట్రన్‌కాలనీ,కాకుల సెంటర్,తహశీల్దార్ కార్యలయం దగ్గర,అక్కమ్మ సెంటర్ దగ్గర నాలుగు ప్రాంతాల్లో మూడు కోట్ల ఇరవై లక్షల వ్యయంతో అంతర్గత రోడ్లు నిరా ్మణ పనులకు భూమి పూజ చేసి శిలాపలకంను ప్రారంబించారు.ఈక్రమంలోనే కాలనీ పుర ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి ఆయా సమస్యలను విన్నవించుకున్నారు.ప్రజల సమస్యలపై స్పందిచిన ఏమ్మేల్యే అన్ని పరిస్కార దిశగా చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.తదుపరి విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ ఎన్నికల ముందుగా ఇచ్చిన వాగ్దానాలను నేరువేర్చుకునే దిశగా సంక్షేమం,అబివృద్ధి రెండు నేరవేర్చే దిశలో మన నియేజకవర్గంలో ప్రతి పల్లేలో ఒక పండుగ వాతవరణంలో ప్రజల సమక్షంలోనే అంతర్గత రహదారులు ఉండలనే ఉద్దేశంతోనే మన నియేజక వర్గంలోనే సిమేంటు రోడ్లకు దాదాపు 19 కోట్ల రుపాయాలను మంజురు చేసుకున్నామని,దీనితోపాటు ఇందిరేశ్వరం చెంచు గూడేంకు బిటి రోడ్డుకు దాదాపు 2 కోట్ల రూపాయలతో దాదాపు 20 కోట్లు మంజురు

చేసుకోవడం జరిగిందని వ్యాక్యనించారు.14 వ తేది నుండి 20 వ తేది వరకు ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.నియేజకవర్గంలో అన్ని మండలాల కంటే నుండిపెంట గ్రామం పెద్ద గ్రామం కాబట్టి గతంలో కూడా ఈగ్రామంకు పెద్ద ఎత్తున నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈక్రమంలోనే మూడు కోట్ల ఇరవై లక్షల రూపాయలు నుండిపెంట,లింగాలగట్టుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఏదైతే ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దనాలు ఇచ్చామో ప్రజల తరుపున ఈ ప్రభుత్వం ఉంటుందని,ప్రజా పరిపాలన చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా గడచిన 5సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒకే సారి 20 నుంచి 30 కోట్ల నిధులు తెచ్చిన దాఖాలాలు ఎక్కడ లేవని ఎద్దేవ చేసారు.గత ప్రభుత్వ పాలకుల పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేసారు.బయట తిరగాడానికి వారు అనర్హులని అందుకే వారిని లోపల పెట్టడమే ఉత్తమం లోపల పేడితే వారందరు కుర్చోని లోపల ఉండి చెక్క భజన చేసుకుంటారని అపనికి తప్ప దేనికి పనికిరారని మండిపడ్డారు.ప్రజల అభివృద్ధికాని,సంక్షేమం కాని పట్టనివాళ్లు వాళ్లు ఈ రోజు మాట్లాడే అర్హత లేదు అని దుయ్యాబట్టారు.ఖచ్చితంగా మేము 100 రోజుల్లోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా శ్రీశైలం మండలం మీదనే ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టుతున్నారని,దానిలో బాగంగానే శ్రీశైలంకు కేంద్ర నుండి నిధులు 100 కోట్లు రూపాయలు మంజూరు చేసుకున్నామని వాటి ద్వారా అబివృద్ధి కార్యక్రమం చేస్తామని వ్యాక్యనించారు.ఈక్రమంలోనే దేవదాయశాఖ మంత్రి శ్రీశైలం వచ్చినప్పుడు ఈ శ్రీశైలం దేవస్థానంను తిరుమల తిరుపతి తరహాలో అబివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీశైలంను ఆధ్యాత్మిక కేంద్రంగా,నుండిపెంటను ఒక టూరిజం క్రింద అబివృద్ధి చేసే దశలో బాగంగానే కేంద్ర ప్రభుత్వం నుండి ఒక 1000 కోట్ల రూపాయలను మన మండలానికే తీసుకు రావలనే ప్రయత్నం చేయడం జరుగుతుందని తప్పకుండా విజయం సాదిస్తామని చెప్పారు.శ్రీశైలం మండలంలో నిరుధ్యోగ సమస్య ఎక్కువగా ఉందని,అందుకే ఇక్కడ ఉన్న యువతకు,మహిళలకు ఉపాది దోరకాలంటే చాల ఇబ్బంది ఉందని అన్నారు.అందుకే దేవస్థానంను టూరిజం క్రింద అబివృద్ధిపరిస్తే ఇక్కడ ఉనా ్న వారికి ఉపాది దోరుకుతుందని చెప్పారు.ఈ మండలాన్ని ఖచ్చితంగా మనం అనుకున్నవన్ని సాదించుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం బాధ్యులు యుగంధర్‌రెడ్డి,స్థానిక నాయకులు అదుసుమల్లి సుబ్బారావు,జంకె రామసుబ్బారెడ్డి,గుండయ్య,ప్రవిణ్‌తేజ,ఉమా మహేశ్వరరావు,సింగతల నరసింహారెడ్డి,నాగేళ్ల రూపర్స్

పల్లెల్లో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు

గడివేముల, అక్టోబర్17, ప్రభాతవార్త: గడివేముల మండలంలోని ఎల్.కె.తండా, ఉండుట్ల, మంచాలకట్ట గ్రామాల్లో గురువారంనాడు పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంచాలకట్టలో రూ.20 లక్షలతో, ఉండుట్లలో రూ.5 లక్షలతో, ఎల్.కె.తండా గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపజ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మంచాలకట్ట వంగాల మురళీరెడ్డి, ఎంపీడీఓ వాసుదేవగుప్త మాట్లాడుతూ పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ బాలాజీనాయక్, ఏపీఓ బాల వెంకటరమణ, ఉండుట్ల గంగాధర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, ఈఓపీఆర్డఈ, ఆర్‌డీ, పీఆర్ ఏఈ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ శిక్షణా తరగతులను రద్దు చేయాలి

గడివేముల, అక్టోబర్17, ప్రభాతవార్త: ఈనెల 21వ తేదీ నుంచి ఆరు రోజులపాటు 1, 2 తరగతులను బోధించే ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని రద్దు చేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి డిమాండ్ చేశారు. గురువారం వారు స్థానిక ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ 1, 2 తరగతులు బోధించే ప్రాథమిక ఉపాధ్యాయులకు రాష్ట్రంలోని 26 జిల్లాలను కలిపి కేవలం 9 సెంటర్‌లలో శిక్షణా తరగతులను రెసిడెన్షియల్ పద్ధతిలో ఈనెల 21వ తేదీ నుంచి 6 రోజులపాటు జరిపేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే ఈ శిక్షణ వల్ల విద్యా వ్యవస్థకు మేలు కన్నా నష్టమే జరుగుతుందన్నారు. కావునా ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేసి పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహబూబ్‌బాషా, నాగన్న, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, నాగయ్య, జిల్లా మహిళా కార్యదర్శి కవిత, గడివేముల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రతాపరెడ్డి, బాలస్వామి, చంద్రశేఖర్ ఆచారి, వెంటకేశ్వర్లు, పి.మల్లికార్జునయ్య, శ్రీరాములు, లక్ష్మీదేవి, లలిత, ఆదిశేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ సర్వేలలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు గ్రామసభలు

-18 నుంచి నంవబరు 6వరకు

గోనెగండ్ల అక్టోబరు 17 ప్రభాతవార్త : భూరీసర్వేలలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు ఆయా గ్రామాలలో గ్రామసభలు ఈనెల 18 నుంచి నవంబరు 6 వతేది వరకు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కుమారస్వామి తెలిపారు.గురువారం మండల వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని 13 గ్రామాలలో ఇప్పటి వరకు రీసర్వేలు పూర్తి ఆయ్యాయని తెయితే అందులో తప్పులు జరిగినట్లు ఆయా గ్రామాల రైతులు ఫిర్యాదు చేయడంతో మళ్లి గ్రామ సభలు నిర్వహించి ఆ తప్పులను సరిచేయనున్నట్లు ఆయన తెలిపారు.18న ఎర్రబాడు,19న హెచ్ కైరవాడి,22న ఐరన్‌బండ,23న కులుమాల,24న కున్నూరు,25న లింగందిన్నె,26న నెరుడుప్పల,29న వేముగోడు,30న బీ అగ్రహారం,నవంబరు1న తిప్పనూరు,2న బైలుప్పల,5నపెద్దమరివీడు,6న అలువాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నమని తప్పులు జరిగినట్లు అనుమానం ఉన్న రైతులు గ్రామసభలలో పిర్యాదు చేస్తే సరిచేస్తామని తహశీల్దార్ అన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

గడివేముల, అక్టోబర్17, ప్రభాతవార్త: మండలకేంద్రమైన గడివేములలో గురువారంనాడు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామ పురవీధులగుండా ఊరేగించారు. బాణసంచా పేల్చి భక్తిభావంతో వాల్మీకి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు చిన్న రాజు, ఆంజనేయులు, తలారి వెంకటస్వామి, కేశాలు, బార్గవరాముడు, రామసుబ్బయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి సేవలు మరువలేనివి

- వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

కౌతాళం, అక్టోబర్17, ప్రభాతవార్త: మండలకేంద్రమైన కౌతాళంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ కౌతాళం మండల నాయకులు దాట్ల కృష్ణంరాజు తనయుడు, వైఎస్సార్సీపీ నాయకులు దాట్ల సుబ్బరాజు, గణపతిరాజుల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేశాడన్నారు. కృషి ఉంటే మనుషులు రుషులవుతారన్న సత్యాన్ని తెలియజెప్పాడన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎంపీటీసీ రాజమహ్మద్, ఎంపీటీసీ ఆనంద్, సత్యగౌడ్, వసంతగౌడ్, ఉపేంద్రగౌడ్, రామలింగన్న, మూలమయ్య, నరసింహులు, ఎన్టీఆర్ నగర్ వీరేష్, ఎన్టీఆర్ నగర్ ఆనంద్, సాయిబాబా, సురేష్, డ్రైవర్ లింగన్న, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

మిడుతూరు, అక్టోబర్17, ప్రభాతవార్త: మండలంలోని మిడుతూరు, పీరుసాహెబ్‌పేట, చింతలపల్లి, సుంకేసుల తదితర గ్రామాల్లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాల్లో వాల్మీకి మహర్షికి మహిళలు నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మహర్షి ఆశీర్వాదం పొందారు. అదేవిధంగా సాయంత్రం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వాహనాలపై ఏర్పాటు చేసి బాణసంచా పేలుస్తూ వీధివీధిన మహిళలు, పిల్లలు సందడి చేశారు. జయంతి వేడుకల సందర్భంగా మధ్యాహ్న భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తే చర్యలు

- ఎక్సైజ్ సీఐ ఎస్.కె.సైదుల్

కౌతాళం, అక్టోబర్17, ప్రభాతవార్త: కొత్తగా ఏర్పాటైన మద్యం దుకాణాల్లో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.సైదుల్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రమైన కౌతాళంలోని నూతన మద్యం దుకాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. కర్ణాటక మద్యం రవాణా చేసినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. మద్యంప్రియుల నుంచి ఫిర్యాదులు వస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

పల్లెపండుగ వారోత్సవాలు

**వెలుగోడు, అక్టోబర్ 17, ప్రభాతవార్తఃఃః

వాల్మీకి మహర్షి బాటలో నడుద్దాం..

- జాతిని సన్మార్గంలో నిర్దేశించిన మహానీయుడు..
- కృషి ఉంటే ఎంతటి వారైనా రుషులవుతారనేది వాల్మీకి నినాదం..
- కోసిగిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..

కోసిగి, అక్టోబరు 17, ప్రభాతవార్త

ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకీ సకల మానవాళికి ఆదర్శప్రాయంగా నిలిచారని, ముఖ్యంగా జాతిని సన్మార్గంలో నిర్దేశించిన మహానీయడని, వాల్మీకి బోధనలు అందరికి ఆదర్శవంతం కావాలని, ముఖ్యంగావాల్మీకి మహర్షి బాటలో నడవాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి అన్నారు.. గురువారం మహరుషి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను కోసిగిలో వాల్మీకీలందరూ పార్టీలకతీతంగా, ఐక్యంగా ఘనంగా నిర్వహించుకున్నారు..ఈ మహత్తర కార్యక్రమానికి పార్టీలకతీతంగా అందరూ సమైఖ్యంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకున్నారు.. ముందుగా గ్రామంలోని పెద్దహోటల్ వద్ద వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి అక్కడి నుండి వాల్మీకి మహావిగ్రహం వరకు చిత్రపటంతో ఊరేగింపుగా తరలి వచ్చారు.. వాల్మీకీ యువకులు కేరింతలు కొడుతూ వాల్మీకి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్దకు చేరుకున్నారు.. అనంతరం ఈ విగ్రహానికి పూలమాలలు వేసి రామాయణ శ్లోకాలను చదివి అందరి చేత జై వాల్మీకి మహర్షి అంటూ నినాదాలు చేసారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ బోయగా జీవించి రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అన్నారు.. పుణ్యభూమి కర్మభూమి మన దేశమని, రామాయణం మన పుణ్యగ్రంథమని అటువంటి గ్రంధాలు రచించిన వాల్మీకి మహర్షి పూజ్యనీయులన్నారు.. ముఖ్యంగా ధర్మపాలన కోసం రామాయణాన్ని ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందన్నారు.. హిందువులకు ఆరాధ్యదైవమైన శ్రీరాముని చరిత్రను తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు..నేటి సమాజానికి వాల్మీకి బోధనలు మార్గనిర్దేశమన్నారు.. భారత సనాతన ధర్మవారధిగా, రామయణ కావ్య రచన ద్వారా సారధిగా, రామ రాజ్యమే నేటి పాలనకు ఆదర్శంగా అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు.. వాల్మీకి మహర్షి ఆశయాలు త్రికరణ శుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.. వాల్మీకులందరూ ఐక్యంగా ఉండా లని, వాల్మీకుల్లో ఐక్యత లేకపోవడంతో అగ్ర వర్ణాలవారు అణగ ద్రొక్కుతున్నారని తెలిపారు.. వాల్మీకులను ఎస్‌టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతన ప్రయత్నం చేస్తున్నాడని ఇందుకు తాను సైతం కృషి చేయడం జరుగు తుందని తెలిపారు.. అనంతరం వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.. టీడీపీ సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి,వక్రాణి వెంకటేశ్వర్లు, కన్వీనర్ జ్ఞానేష్, పట్టణ అధ్యక్షులు చింతలగేని నర్సా రెడ్డి, మాలపల్లి లక్ష్మయ్య, పోతుల మధుకుమార్, రాజకీయలకు అతీతంగా వాల్మీకులు, యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి -డిప్యూటి కమీషనర్

నందికొట్కూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త: మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అలాగే సమయపాలన తప్పని సరిగా పాటించాలని కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి తెలిపారు. గురువారం నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం షాపులు అన్ని ప్రారంభించాలని, నూతన షాపులు గుడి, బడి, చర్చి,మసీద్, వీటికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని, కొత్త వ్యాపారస్తులు ప్రభుత్వ నిభంధనల మేరకు నడుపుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నాటు సారా మీద కఠిన చర్యలు తీసుకోవాలని, నాటు సారా తయారికి ప్రధాన వనరులైన బెల్లం సరఫరా చేసే వారి మీద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. రికార్డులను పరిశీలించారు. స్టేషన్ భవనం వర్షం రావడంతో నీరు కారుతున్న గదులను మాచి ఆమె వెంటనే భవనం మరమ్మత్తుల కొరకు నివేదికను తయారు చేసి పంపాలని సి.ఐ.రామాంజనేయులు కు డిప్యూటి కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.జఫ్రుల్లా పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

గూడూరు,అక్టోబర్ 17, ప్రభాతవార్త ఃగూడూరు మండలంలో ఆయా గ్రామాల్లో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో వెలసిన శ్రీ వాల్మీకి దేవాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి సన్నిధిలో వాల్మీకుల సోదరులు విశేషంగా పూజలు గావించారు. అలాగే పలు రాజకీయ పార్టీల నాయకులు కూడా స్వామి జయంతి వేడుకల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో పాలక వర్గం సభ్యులు శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాలక వర్గం సభ్యులు శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,కో ఆప్షన్ సభ్యులు పుట్టపాశం రామాంజినేయులు,కౌన్సిలర్లు రేమట సురేష్,కొండిగేరి కుమార్,కుమ్మరి ఎల్లయ్య,ఖలీల్,నగర పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సి.సి రోడ్లతో గ్రామాలకు మహర్దశ

క్రిష్ణగిరి,అక్టోబర్17,ప్రభాతవార్త : సి.సి రోడ్ల నిర్మాణాలతో గ్రామాలకు మహర్దశ పట్టినదని మండల యం.పి.డి.ఓ మెహన్ కుమార్ అన్నారు.పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిదిలోని పెద్దొడ్డి,చిట్యాల చుంచు ఎర్రగుడి గ్రామాల్లో సి.సి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.సి రోడ్లు వేయడం వలన గ్రామాలు మురికికూపాలుగా మారకుండ ఉంటాయన్నారు. అలాగే రహాదారులు వేయడం వలన పల్లెలకు పట్టణాలకు అనుసందానం పెరిగి ఆర్థిక వనరులకు,వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు,అమ్మకాలు జరుగడానికి వీలు పడు తుందన్నారు.ఆనాడు మహాత్ముడు పల్లెసీమలు అభివృద్ధి చెందిన నాడే దేశం అభివృద్ధి చెందినట్లు అన్నారు.దేశంలో 70శాతం ప్రజలు పల్లెల్లో నివశిస్తున్నారన్నారు.కనుక పల్లె లు వృద్ధిలోకి రావడానికి ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండల పంచాయితి రాజ్ ఏ.ఇ జాకీర్‌హుస్సేన్,ఉపాది ఏ.పి.ఓ నాగసులోచన,చిట్యాల సర్పంచు రాజేశ్వరిగౌడు,ప్రకాశ్‌గౌడు,ఆలంకొండ రఫిసాహాబ్,లక్ష్మినారయణ, సురేశు, చుంచు ఎర్రగుడి ప్రకాశ్‌గౌడు,శేఖర్‌గౌడు,కత్తి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత విష్ణు ఆశ్శీసులతోనే రాజకీయ పదవీలంకరించాను

- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కోడుమూరు,అక్టోబర్ 17, ప్రభాతవార్త ఃకోడుమూరు నియోజకవర్గ సినియర్ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆశీస్సులతోనే తాను రాజకీయ పదవలంకరించానని, ఆ కుటుంబానికి ఎంతో రుణపడ్డానని కోడుమూరు ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి స్పష్టం చేశారు. గురువారం స్థానిక శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరీ దేవి కళ్యాణ మండపంలో జిల్లా టీడీపీ యువనేత,కర్నూలు మండల అధ్యక్షులు దివంగత డి.రాజావర్ధన్‌రెడ్డి 47వ జయంతి వేడుకలను కోడుమూరు టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మేల్యే బొగ్గుల దస్తగిరి ముందుగా రాజవర్ధన్‌రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో కేకును కట్ చేసి ఆ కేకును శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడారు. తన రాజకీయ జీవితం అంతా టీడీపీ సినియర్ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబంతోనే ప్రారంభించానన్నారు. తమ నేత తనయులు రాజావర్ధన్‌రెడ్డి కూడా తనకు వెన్నేంటూ ఉంటూ రాజకీయంను పరిచయం చేశారని గుర్తుకు చేసుకున్నారు. అలాంటి కుటుంబ పెద్దల నీడలోనే తన ప్రస్తావన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్,గంగాధర్‌నాయుడు, బడెస్సాగౌడ్, బలరామ్,కౌలుట్ల,వర్యూరు అయ్యప్ప,లద్దగిరి పట్టెమధు,ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు,బ్రిటీష్ రాముడు, నారాయణరావు,గోరంట్ల మధు,బాలక్రిష్ణ,పులకుర్తి నాగేష్,రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు ఆరోగ్య కేంద్రంలో రోగులకు బెడ్లు అందజేసిన టీడీపీ నాయకులు ఃదివంగత టీడీపీ నేత డి.రాజావర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకొని కోడుమూరు మండల టీడీపీ నాయకులు రోగులకు బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రమౌళీ,రసూల్, మాదన్న, షేక్సావలి తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు వాల్మీకి మహర్షి- తహశీల్దార్

జూపాడుబంగ్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త

సామాన్య ధర్మాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమాజంలో మానవతా విలువలు పెంపొందటానికి దోహదం చేసిన మహోన్నతుడు రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వేదాంతి, తపస్వి, దార్శనికుడు సంస్కృత కవితారీతుల వైభావాన్ని లోకానికి చాటిన ఆదికవిత శ్రీ వాల్మీకి మహర్షి అని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలవేసి నివాళ్లులర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్లోకమనే ప్రక్రియ వాల్మీకి మహర్షి ద్వారా లోకాని తెలిసిందన్నారు. బ్రహ్మదేవుని వరప్రభావంతో మహర్షి భూత,భవిష్యత్, వర్తమానాలను కనులముందర సాక్షాత్కరింపచేసుకుని వాల్మీకి రామాయాణాన్ని సుందరంగా 24 వేల శ్లోకాలతో మనకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, సీనియర్ అసిస్టెంట్ సరశ, సర్వేయర్ అతీఫ్, విఆర్ఓలు బాలక ృష్ణ, సాయిబాబ, చంద్రశేఖర్ నాయుడు, రహీమ్, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా వాల్మీకి జయంతి

నందవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్తఃమండల కేంద్రమైన నందవరంలో స్థానిక విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యాలయంలో అదోని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసవన్నగౌడ్ అదేశాల మేరకు ఆదికవి రామాయన రచయిత వాల్మీకి జయంతి కుల మతాలకు అతీతంగా నిర్వహించారు. ముందుగా పరమపూజ్య మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వర్థన్‌గౌడ్ మాట్లాడుతూ హిందూ మత ం యొక్క అత్యంత ముఖ్యమైన ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రాసిన ప్రభావంతమైన హిందూ పండితుడు మహర్షి వాల్మీకి జన్మదినాన్ని స్మరించుకునే హిందూ మతపరమైన గొప్ప పండుగ అన్నారు. ఈపండుగను ప్రగత్ దివస్ అని కూడ పిలుస్తారు. రామాయణంలో 24 వేల శ్లోకాలను 7 ఖండాలు కలిగిన రామాయణాన్ని రచించి 1300 సంవత ్సరాల క్రితం ఈవ్యక్తి ప్రపంచానికే గొప్ప వ్యక్తి అన్నారు. శాస్త్ర పురాణాల ప్రకారం ఉత్తరాఖండలో రామునికి సీతను అప్పగించు సమయం నందు స్వయాన మహర్షి వారి యొక్క తండ్రిపేరును వాల్మీకి తండ్రి రచదాషుడు వాల్మీకి మొదటి బుక్కుడు అని ఆయన వాల్మీకం (పుట్ట) నుండి జన్మించిన వ్యక్తి కనుక ఆయన వాల్మీకి అని ప్రసిద్ధిగాంచిందన్నారు. పేరు పేరు ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ కె ఉపేంద్రారెడ్డి, శరణ బసవరాజ్ గౌడ్, పశువైదా ్యధికారి గిరి ప్రసాద్, కనకవీడు శ్రీరంగ, జంబు వీరేష్‌గౌడ్, చెన్న బసవరాజ్ గౌడ్, ఉప ్పర రమేష్, ఉప్పర పంపయ్య, చాకలి ముని, తెలుగు గణేష్, డిల్లీ భీమన్న, మంగళి వినోద్, కుమ్మరి వీరేష్, వాల్మీకి నాగరాజు, గొల్ల గోపాల్, చంద్రప్ప గౌడ్, నరసప్ప, పంపలయ్య, రంగన్న, అంజన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుంటేనే.. దుఖాణాలల్లో మద్యం తాగించాలి

- హోటల్స్‌లో మద్యం తాగిస్తే కఠిన చర్యలు - మద్యం వ్యాపారులను హెచ్చరించిన సి.ఐ

కోడుమూరు,అక్టోబర్ 17, ప్రభాతవార్త ఃకోడుమూరు పోలీస్ సర్కిల్‌ల్లో ఏర్పాటైన ప్రైవేట్ మద్యం దుఖాణాలల్లో ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుంటేనే మద్యం సేవించేందుకు అనుమతిస్తామని, అనుమతి లేకుండా దుఖాణాలల్లో మద్యం తాపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోడుమూరు సి.ఐ తబ్రేజ్ హెచ్చరించారు. అంతే గాక ప్రైవేట్ మద్యం వ్యాపారులు వారి దుఖాణాల దగ్గర తప్పని సరిగా సి .సి కెమెరాలను అమర్చుకోవాలని,దుఖాణంలో నగదును నిల్వ ఉంచరాదని, వారి దుఖాణాల దగ్గర వారే ప్రేవేట్ సెక్యూరిటీలను నియమించుకోవాలని సూచించారు. అలాగే హోటల్స్,పబ్లిక్ ప్రదేశాలల్లో కూడా ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవిస్తే కూడా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. రోడ్డుసైడ్‌లో ఉన్న వ్యాపారాలు,హోటల్స్ నిర్వాహకులంతా రాత్రి 10.30 గంటలల్లోగా మూయించాలని, తెల్లవార్లు డాబాలు తెరుచుకుంటే వారికి పోలీస్ కౌన్సిలింగ్ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణ చర్యలను కాపాడడమే తమ కర్తవ్యమన్నారు. ప్రజల ప్రశాంత జీవితాలకు అడ్డుపడితే ఎంత వారైన అలాంటి వారికి ముందుగా పోలీస్ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. గ్రామాలల్లో రౌడియజం,బెదిరింపులకు పాల్పడితే వారిపై తాను వెంటనే రౌడీషీట్‌లుగా నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే తాము గ్రామాలల్లో ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, సర్కిల్ పరిధిలోని గ్రామాలల్లో మట్కా,గుట్కాల వ్యాపారాలతో పాటు, అసాంఘిక కార్యక్రమాలపై తాము ఉక్కుపాదం మోపుతానన్నారు. ఎక్కడ .. ఏ చిన్నపాటి అల్లర్లు జరిగినా వాటిని ఉపేక్షించేది లేదని, వారిపైవెంటనే యాక్షన్ తీసుకుంటామన్నారు.

తరిగోపులలో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం

: పోలీసు బందోబస్తు మధ్య వాల్మీకిమహర్షికి పూజలు

జూపాడుబంగ్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపులలో వాల్మీకి మహర్షి మండపం ఏర్పాటులో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గోడువ సద్దుమణిగింది. మహర్షి జయంతి వేడుకలను జరుపుకునే విషయంలో బుదవారం రాత్రి ఇరువర్గాలకు చెందిన వాల్మీకులు ఘర్షణ దిగడంతో ఏఎస్ఐ జయంతి సిబ్బందితో గ్రామానికి చేరుకుని వారికి నచ్చజెప్పారు. అయితే గురువారం ఉదయం మళ్ళీ ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఎస్ఐ లక్ష్మినారాయణ ఇరువర్గాలకు చెందిన వారిని పోలీసుస్టేషన్ రప్పించారు. జయంతి వేడుకలకు యువకులు దూరంగా ఉండాలని, పెద్ద మనుషులు మాత్రమే వాల్మీకి మహర్షికి పూజలు చేయాలని చెప్పడంతో అందుకు వారు అంగీకరించారు. దీంతో ఎస్ఐ పోలీసు బందోబస్తు మధ్య వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.

ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం

-నవతరం యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి
-నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు

కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 17, ప్రభాతవార్తఃప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకమైందని కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎల క్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైందని మెరుగైన పాలనకు బాటలు వేస్తు పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేస్తుందన్నారు. దేశగతిని మార్చేది. వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటేనని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగిన భారతదేశంలో ఎన్నికల నిర్వహణను కుంభమేళాగా పరిగణిస్తారని పేర్కొన్నారు. చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యనికి దీపస్థంబాలని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఏఈఆర్వో తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటి తహశీల్దార్‌లు ధనుంజయ, శ్యామ్ కళాశాల సీనియర్ అధ్యాపకులు జాల గంగాధర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఋణాల రికవరీలో ఐకెపి అధికారుల నిర్లక్ష్యం

:-రూ.సుమారు 8 లక్షల ఋణాలు గోల్‌మాల్ :-బుక్‌కీపర్‌కు భయపడుతున్న అధికారులు
:-ఋణాలను బుక్‌కీపర్‌కు చెల్లించిన మహిళలు :-నిధులను సొంతానికి వాడుకున్న బుక్‌కీపర్
:-ఇప్పటికైనా ఋణాలు రికవరీ అయ్యేనా

మంత్రాలయం,అక్టోబర్ 17,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలో ఐకెపిఋణాలు గోల్‌మాల్ అయ్యాయి.ఋణాలు తీసుకొని సంవత ్సరాలు గడుస్తున్నాపొదుపు గ్రూప్ సభ్యులు నేటివరకు ఋణాలను తిరిగి చెల్లించలేదు.ఇందులో సుమారు రూ.8 లక్షలు నిధులు ఋణాల రూపంలో గోల్‌మాల్ అయినట్లు తెలిసింది.దీనికంతటికీ కారణం గ్రామ బుక్‌కీపరే అంటూ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆ బుక్‌కీపర్ అంటే ఐకెపి అధికారులందరికీ భయం ఏర్పడింది.ఆ భయంతోనే నేటివరకు ఋణాలను రికవరీ చేయడంలో ఐకెపి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలిసింది.వివరాల మేరకు మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో సుమారు 19 పొదుపు గ్రూపులు ఉన్నాయి.ఇందులో 11 గ్రూపు సభ్యులకు ఉన్నతి ఋణాల్లో భాగంగా నాలుగు సంవత ్సరాల క్రితం సుమారు రూ.7.39 లక్షలు మంజూరు చేశారు.అదేవిధంగా శ్రీనిధి ఋణాల్లో భాగంగా 4 గ్రూపు సభ్యులకు రూ.90,000 అధికారులు మంజూరు చేశారు.మొత్తం రూ.8 లక్షలు ఋణాలను ఐకెపి అధికారులు మంజూరు చేశారు.అయితే గ్రూపు సభ్యులు ఈ ఋణాలను తీసుకొని సంవత ్సరాలు గడుస్తున్నా నేటివరకు ఈ ఋణాలను ప్రభుత్వానికి తిరిగి చెల్లించడంలేదు.ఇందులో కొంతమంది గ్రూపు సభ్యులు ఋణాల నగదును గ్రామ బుక్‌కీపర్‌కు ఇచ్చినట్లు తెలిసింది.అయితే ఈ బుక్‌కీపర్ మాత్రం నిధులను బ్యాంకుకు చెల్లించకుండా తనసొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఐకెపి అధికారులు ఋణాలను చెల్లించాలని గ్రూపు సభ్యులపై ఒత్తిడిచేస్తున్నా మేము చెల్లించిన డబ్బులు లెక్క తేలేంతవరకు ఋణాలను చెలించబోమని గ్రూపు సభ్యులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా జల్లా ఉన్నతాధికారులు స్పందించి ఐకెపి ఋణాలను రికవరీ చేసి బుక్‌కీపర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఏపిఎం రాజశేఖర్‌ను ప్రభాతవార్త వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.సిసి బసవరాజును వివరణ కోరగా ఉన్నతి,శ్రీనిధి ఋణాలు పెండింగ్‌లో ఉన్నమాట వాస్తవమన్నారు.ఋణాలను చెల్లించడంలో పొదుపు గ్రూపు మహిళలే నిర్లక్ష్యం చేస్తున్నారని వివరించారు.

నాటు సారా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

నందికొట్కూరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త:

కర్నూలు జిల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో గురువారం జరిపిన దాడులలో నాటు సారా అమ్ముతున్న అడ్డాకుల మల్లికార్జున, తెలుగు ఈశ్వరయ్య అనే ఇద్దరిని అరెస్టు చేసినట్లుగా అబ్కారి ఎస్సై జప్రుల్లా తెలిపారు. నిందుతుల నుండి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిజిష్టర్ ముందు హాజరు పరిచినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఇన్ఫోర్స్మెంట్ సి.ఐ.కృష్ణ, ఎస్సై మారుతి తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు సిఎం చంద్రబాబు

:-టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి

మాలవల్లి(మంత్రాలయం), అక్టోబర్ 17,ప్రభాతవార్త: మంచి విజన్ ఉన్న నాయకుడు సిఎం చంద్రబాబునాయుడని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరులు రఘునాథ్‌రెడి ్డ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాలవల్లి, సొళహళ్ళి,సుంకేశ్వరి గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన సిసిరోడ్లకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు.అధికారులు సిసిరోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్మించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కావున గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తెలపాలన్నారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి,చావడి వెంకటేష్,లక్ష్మయ్య, నరసింహాచారి,చంద్ర,నరసింహ,శ్రీకృష్ణ,ఎంపిడిఓ శోభారాణి,పిఆర్ఏఈ మల్లయ్య,ఏపిఓ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ ఎం.పి.డి.ఓ.గా ఎం.సువర్ణ

పత్తికొండ,అక్టోబర్ 17,ప్రభాతవార్త:

పత్తికొండ మండల అభివృద్ధి అధికారిగా ఎం.సువర్ణ గురువారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఎం.పి.డి.ఓ.ను సిబ్బది మర్యాద పూర్వకంగా కలిసి అభినంధనలు తెలిపారు. అనంతరం ఎం.పి.డి.ఓ. పత్తికొండ ఎమ్మేల్యే కె.ఇ. శ్యాంబాబును మర్యాద పూర్వకంగా కలిశారు.

వైసిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

మంత్రాలయం,అక్టోబర్ 17,ప్రభాతవార్త: నియోజకవర్గకేరదమైన మంత్రాలయం పట్టణానికి చెందిన వైసిపి కార్యకర్త రామకృష్ణ తీవ్ర అనారోగ ్యంతో బాధపడుతున్నారు.సమాచారం తెలుసుకున్న వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి కార్యకర్త కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. వారికుటుంబాన్నిఆదుకునే నిమిత్తం కార్యకర్త కుటుంబ సభ్యులకు రూ.25,000 ఆర్థిక సహాయం చేశారు.అనంతరం కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కార్యకర్త కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర,ఉపసర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి రచించిన "రామాయణం మహాకావ్యం" సమస్త మానవాళికి ఆదర్శం

కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 17, ప్రభాతవార్తఃవాల్మీకి మహర్షి రచించిన రామాయణం మహాకావ్యం సమస్త మానవాళికి ఆదర్శమని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడు ్యకేషన్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ ్మ అన్నారు. గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా కర్నూలు మెడికల్ కళాశాల నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించ

ఆత్మకూరు పురపాలక సంఘంలో పక్కా ప్రణాళికతో.. మాస్టర్ ప్లాన్ అమలు

: పురవీధులో అక్రమ కట్టడాలను తొలగించడమే లక్ష్యం
: ప్రధాన రహదారులలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేస్తాం
: ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడిన మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు

ఆత్మకూరు, అక్టోబర్17, ప్రభాతవార్త:
మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఆత్మకూరు పట్టణంలో అన్ని పురవీదులో ఆర్‌టిసి బస్సులు, లారీలు వెళ్లే విదంగా రహదారులు విస్తీర్ణంగా ఉండేవి. కాలం మారే కొద్ది అక్రమ కట్టడాలతో పురపాలక వీదులో ఆక్రమణలు జరగడంతో రోడ్లు, అంతా వాహనాలు వెళ్లే పరిస్థితి లేక ప్రధాన రహదారులో వివరితమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పురపాలక పట్టణ ప్రజలు వివిద గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు, వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారు. 2012 సంవత్సరంలో మొదటి సారిగా మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటిగా ఏర్పడడంతో అప్పటి కమీషనర్‌లు సీసీరోడ్లు, డ్రైనేజి కాల్వలపై దృష్టి సారించారు. 2016 సంవత్సరంలో కృష్ణాపుష్కరాలు రావడంతో పురవీదులో మట్టి రోడ్డు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులు అప్పటి తెలుగుదేశం పార్టీ కొనసాగించింది. గడిచిన ఐదేళ్ళ పాలనలో జాతీయ రహదారి ప్రధానమైన రహదారులు డ్రైనేజి కాల్వలపై అక్రమ కట్టడాలు కట్టడంతో గ్రేడ్ 3 పురపాలక సంఘంగా ఏర్పడడంతో పక్క ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగు తుందని పురపాలక సంఘం కమీషనర్ రమేష్‌బాబు ప్రభాతవార్తతో గురువారం ప్రత్యేకించి మాట్లాడారు.. గత కొన్ని సంవత్సరాల నుంచి పట్టణంలో డ్రైనేజి కాల్వలపై వివిద రంగాలకు చెందిన వ్యాపారులు, ప్రజలు రోడ్లపై నివాసాలు ఏర్పాటు చేసుకోని రోడ్డులను అక్రమణలకు గురి చేయడంతో పురపాలక సంఘం అభివృద్దిలో భాగంగా పక్కా మాస్టర్ ప్లాన్ ప్రణాళికతో సిద్దం చేసి రహదారుల విస్తీర్ణ పనులను చేపట్టే విదంగా అక్రమ కట్టడాల తొలగింపులను కొనసాగించే విదంగా పురపాలక సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిం దన్నారు. చక్రం హోటల్ నుంచి గీతాభవన్ హోటల్ వరకు రోడ్డుకు ఇరువైపుల 100 మీటర్ల వెడల్పూతో రోడ్డు విస్తీర్ణ పనులు కొనసాగిస్తామని అన్నారు. పురవీదులో 80మీటర్ల విస్తీర్ణంతో రోడ్డు పనులు చేపట్టన్నుట్లు తెలిపారు. డ్రైనేజి కాల్వలపై అక్రమ కట్టడాలను తొలగిస్తూ అభివృద్ది పనులు కొనసాగిస్తామని వివరించారు.

ఆత్మకూరు పురపాలక సంఘం మారు తున్న రూపురేఖలు.. చరిత్ర ఉన్న ఆత్మకూరు పురపాలక సంఘాన్ని మరోమారు ఎన్‌డిఏ ప్రభుత్వం రూపు రేఖలు మార్చే విదంగా ప్రణాళిక సిద్దం చేశారు. జాతీయ రహదారిపై పట్టణంలో ప్రస్తుతం విద్యుత్ దీపాలతో వెలుగుతున్న బటర్‌ఫై దీపాలకు మరో డిజిటల్ లైటింగ్ ఏర్పాటు చేసి కొత్త హంగులు పట్టణ ప్రజలకు పురపాలక అధికారులు చూపిస్తు న్నారు. ఈ నేపధ్యంలోనే 24వార్డుల పరిధిలో డ్రైనేజి కాల్వలపై అక్రమ కట్టడాలను తొలగిస్తూ రోడ్లకు ఇరువైపుల అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపి మరోవైపు ట్రాఫిక్ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపిస్తూ కొంత హంగులతో ఆత్మకూరు పురపాలక సంఘం రూపురేఖలు మారబోతున్నాయి. ఈ విషయంపై పలువురు పట్టణ ప్రజలు పురపాలక సంఘం కమీషనర్ రమేష్‌బాబుకు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



హోళగుంద, అక్టోబర్17, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక వాల్మీకి సర్కిల్ నందు గల రామాయణ సృష్టికర్త, ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సర్కిల్ నందు ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలువేసి ప్రత్యేక పూజలు చేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు, వాల్మీకి పెద్దలు, కులబాంధవులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రామాయణ సృష్టికర్త ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే విరూపాక్షి హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులరి ్పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, మనమందరం కలిసికట్టుగా పోరాడి బోయ వాల్మీకుల చిరకాల కోరిక నెరవేర్చుకుందామని, బోయలను ఎస్టీలో చేర్చేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పోరాటం కొనసాగుతూనే ఉందన్నారు. అయితే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు నిద్రపోయే ప్రసక్తేలేదని తెలిపారు. అనంతరం గజ్జెహళ్లి, వందవాగిలి, హెబ్బటం, సులువాయి, పెద్దహ్యాటా, ఎల్లార్తి తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అలాగే హోళగుందలోని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలువేసి పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి స్థానిక బస్టాండ్‌కు చేరుకుని బస్టాండ్‌లో వారు మాట్లాడుతూ వాల్మీకి కులస్తులు ప్రతిఒక్కరు తమ పిల్లలను చదివించాలని, విద్యతోనే ఏదైనా సాధించుకోవచ్చని తెలిపారు. అలాగే స్థానిక నేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అలాగే రాయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్, బాపూజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్, మండలంలోని అన్ని స్కూళ్లల్లో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండలంలో 29.4 మి.మీ. వర్షపాతం నమోదు

కొత్తపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం 29.4 మి.మీల వర్షపాతం నమోదు అయింది. మండలంలోని గువ్వలకుంట్ల, వీరాపురం, లింగాపురం, గోకవరం, కొక్కెరంచ, ఎదురుపాడు, నాగంపల్లి, జడ్డువారి పల్లె, దుద్యాల, నందికుంట, శివపురం, సింగరాజుపల్లె, గుమ్మడాపురం, ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాల్లో బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు జోరుగా వర్షం కురిసింది. దీంతో మినుము, పొగాకు, ఇతర పంటపొలాల్లో వర్షపునీరు నిలిచింది. దీంతో రైతులు పంటలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..

- టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

హోలహర్వి, అక్టోబర్17, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలకేంద్రమైన హోలహర్వి, బాపురం, నిట్రవట్టి, గూళ్యం గ్రామాల్లో పల్లె పండగ వారోత్సవాలు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిషా ్కరం, పారిశుద్ధ్య నివారణ చర్యలు తదితర అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రబుత్వంలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హోలహర్వి, బాపురం, గూళ్యం గ్రామాల సర్పంచులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, ఉలిగమ్మ, టీడీపీ మండల కన్వీనర్ సుధాకర , టీడీపీ యువనేత ప్రహ్లాద్‌రెడ్డి, ఎంపీడీఓ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు, ఈరన్న, టీడీపీ నాయకులు శ్రీధర్, ఉమాకాంత్‌స్వామి, బాపురం వీరేష , పూజారి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం కలుగవచ్చు ప్రజలు సహకరించాలి

నందికొట్కూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త: నేషనల్ హైవే అథారిటి పనుల వలన గార్గేయపురం వద్ద కొత్త విద్యుత్ టవర్లు వేస్తుండడం వలన నందికొట్కూరు నియోజకవర్గం విద్యుత్ వినియోగాదారులకు కొంత అంతరాయం కలుగ వచ్చునని కావున సహకరించాలని డి.ఇ.ఇ.శ్రీనువాసులు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నందికొట్కూరుకు కర్నూలు, శ్రీశైలం నుండి విద్యుత్ సౌకర్యవం ఉందని అయితే ప్రస్తుతం గార్గేయపురం వద్ద విద్యుత్ టవర్ల వేసేందుకు కర్నూలు నుండి సరఫరా నిలిపివే యడం జరుగుతుందని శ్రీశైలం నుండి మాత్రమే విద్యుత్ ఇవ్వడం జరుగు తుందని ఈ ప్రక్రియ 5 రోజులు పాటు జరుగు తందని అనివార్య కాం ణాల వలన అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున ప్రజలు సహకరించాలని డి.ఇ.ఇ.తెలిపారు.

సచివాలయాల్లో వేధిస్తున్న సిబ్బంది కొరత..

- బదిలీలతో మూతబడుతున్న సచివాలయాలు....
- ఇన్‌చార్జి పాలనతో ఇబ్బందులు పడుతున్న సచివాలయ ఉద్యోగులు

హాలహర్వి, అక్టోబర్17, ప్రభాతవార్త,
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలనే లక్ష్యంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. పది శాఖలకు సంబంధించిన ఉద్యోగులను నియమించింది. అయితే ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే సచివాలయ ఉద్యోగులు బదిలీలను ప్రభుత్వం చేపట్టింది. వివరాల్లోకి వెళితే..... హాలహర్వి మండలంలోని 15 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. సచివాలయంలో సిబ్బంది కొరతతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందడంలేదని ప్రజలు వాపోతున్నారు. 15 సచివాలయంలో 150 మంది సచివాలయ ఉద్యోగులు ఉండాల్సి ఉంది. అయితే 15 సచివాలయాలకు గానూ కేవలం ప్రస్తుతం 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల సచివాలయ ఉద్యోగులు బదిలీలలో వివిధశాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులు దాదాపు 50 మంది బదిలీలపై వెళ్లారు. దీంతో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది లేక సచివాలయాలు మూతబడ్డాయి. మండలంలోని బేవినహాల్, కొక్కరచేడు, కామినహాల్, సిద్ధాపురం, నిట్రవట్టి గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు లేక సచివాలయాలు మూతబడ్డాయి. దీంతో వివిధ పనుల కోసం ఆయా గ్రామాల ప్రజలు మండలకేంద్రానికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో సిబ్బంది కొరత వల్ల ఆయా సచివాలయాల నుంచి వివిధ శాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులను ఇన్‌చార్జిలుగా నియమించారు. ఒక్కొక్క ఉద్యోగికి మూడు, నాలుగు శాఖల ఇన్‌చార్జిలు ఇవ్వడంతో సచివాలయ ఉద్యోగులు పనిభారంతో ఆందోళన చెందుతున్నారు. సచివాలయ ఉద్యోగులకు ఇన్‌చార్జిలు ఇవ్వడంతో ఎప్పుడు ఏ సచివాలయంలో ఉండాలో తెలియక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు, నాలుగు శాఖలకు ఇన్‌చార్జిలుగా ఇవ్వడంతో పని ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది సచివాలయ ఉద్యోగులు సెలవుపై వెళ్తున్నారు. గత ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన ఆశయంతో గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేస్తే సిబ్బంది కొరతతో సచివాలయాలు మూతపడుతున్నాయి. ఇక ప్రభుత్వం సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు ఎలా అందుతాయని ప్రజలు విమర్శిస్తున్నారు. హాలహర్వి మండలంలో సచివాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తుందని, కొన్ని రోజులపాటు ఉద్యోగులను బదిలీ చేయొద్దని ప్రజాప్రతినిధులు, అధికార పార్టీల నాయకులు, మండలస్థాయి అధికారులు కూడా జిల్లా అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయింది. మండలంలోని సచివాలయాల్లో 10 వెల్ఫేర్ అసిస్టెంట్లు, 7 మహిళా సంరక్షణ కార్యదర్శులు, 10 డిజిటల్ అసిస్టెంట్లు, 10 విలేజ్ సర్వేయర్లు, ఏఎన్ఎంలు 12, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 12, అగ్రికల్చర్ అసిస్టెంట్లు 07, పంచాయతీ కార్యదర్శులు

08, వీఆర్వోలు 09 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేసి సచివాలయాల్లో తగిన సిబ్బందిని నియమించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- ఎంపీడీవో వరలక్ష్మి వివరణ
ఈ విషయంపై ఎంపీడీఓ వరలక్ష్మిని వివరణ కోరగా... మండలంలోని 15 సచివాలయాలు ఉన్నాయని తెలిపారు. 15 సచివాలయాలకు గానూ కేవలం 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, బదిలీలు జరగడంతో సచివాలయ ఉద్యోగులు బదిలీలపై వెళ్లిపోయారన్నారు. దీంతో మండలంలోని సచివాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తుందన్నారు. సిబ్బంది కొరతతో ఆయా సచివాలయాల నుంచి వివిధ శాఖలకు ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సచివాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరతామని ఆమె తెలిపారు.

పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

నందికొట్కూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలకు మహార్దశ కలుగుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అల్లూరు,కొణిదేల గ్రామాలలో ఎస్సీ కాలనీలలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వ హాయంలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, సర్పంచులకు ఎలాంటి అధికారాలేక పనులు చేపట్టలేక, చేసిన వాటికి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమమం ద్వారా గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారించేందుకు కృషి చేస్తున్నారని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల హామీలను దశల వారిగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగలక్ష్మయ్య, నవీన్, ఎం.పి.డి.ఓ సుబ్రమణ్యం శర్మ, ఈఓఆర్డీ రంగనాయక్, ఎ.పి.ఓ. అలివేలమ్మ, కోర్స్ డైరెక్టర్ ఎం.దాసు, పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఉపాదిహామీ లక్ష్యాలను చేరుకోండి

నంద్యాల, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి
పల్లె పండుగలో శంకుస్థాపన సిసి రోడ్డుకు వెండర్ రిజిస్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి యంపిడిఓలు, మండల ఇంజనీర్లను అదేశించారు. గురువారము కలెక్టరేట్‌ని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్సు హాల నుండి వీడియమో కాన్ఫరెన్సు ద్వారా ఉపాది మామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేషంలో ద్వామా పిడి జనార్దన్‌రావు, హౌసింగ్ ఈఈ హరిహరగోపాల తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026సిసిరోడ్లకు వర్క్‌ఐడి వారిగా వెండర్ రిజిస్టేషన్ ప్రక్రియను ఈ నెల 20వ తేదిలోగా పూర్తి చేయాలని యంపిడిఓ, ఇంజనీర్లను కలెక్టరు అదేశించారు.మండలానికి 1000 చెప్పున సోక్ పిట్స్ ఎగువ ప్రాంతాల్లో ఫారం ఫాండ్స్ వందరోజుల పనిదినాలు గోకులం షెడ్డు రూప్ వాటర స్టక్చర్ నిర్మాణాలు నర్సురీలు పల్లె వనాలపనులకు ప్రతిపాదనలు పమర్పించి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టరు తెలిపారు. లేబర్ బరె ్జల్లో గోస్పాడు మిడుతూరు దొర్నిపాడు పాములపాడు, మండలాల్లో ప్రగతి అద్వానరీతిలో ఉందని వచ్చే వారానికి మెరుగు పరచకపోతే సర్బంధిత ఎపిఓలను జిల్లా కేంద్రానాకి పిలిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు,ఉపాది హామీ లక్ష్యాలను నీరు గార్చే ఎపిఓలు జిల్లాలో అవసరము లేదని కలెక్టరు స్పష్టము చేశారు. వందరోజుల పని దినాల లక్ష్యంలో కూడా పాణ్యం గోస్పాడు, చాగలమర్రి బనగానపల్లె మండలాలు జిరో ప్రగతి చూపారని అసంతృప్తి వ్యకంత చేశారు.మంచి వర్షాలు పడుతున్న మొక్కలు పెంపకములో డోన్ కోవెలకుంట్ల, ప్యాపిలి, మండలాల ప్రగతి చూపడము లేదన్నారు. ఈ వారం మూడు ఫార ఫాండ్స్ పూర్తి చేవారని డోన్ వాటర్ టేబుల్ పెంచాలని ఒక్కొక్క మండ లానాకి 30ఫారం ఫండ్స్ చెప్పున లక్ష్యాలన్ని కేటాయించాలని డ్వామా పిడిని కలెక్టరు అదేశించారు. పెండింగులో ఉన్న రూప్ వాటర్ హార్వెస్ట్‌ర్లను 15 రోజుల్లో పూర్తి చేయాలని యంపిడిఓలను కలెక్టరు అదేశించారు. అత్మకూరు 2, డోన: 5, కోవెలకుంట్ల 5, నంద్యాల 2, రూప్‌వాటర షెడ్లు పెండింగులో ఉన్నాయన్నారు. అలాగే పూర్తికాని గోకులం షెడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టరు యంపిడిఓలను అదేశించారు.

ఫార్మసీ విద్యార్థి మృతి

నంద్యాల, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల శాంతిరాంఅసుపత్రి సర్వీసురోడ్డులో ఆర్టిసి బస్సు డీ కొనడముతో ఫార్మసీ విద్యార్థినీ మృతి చెందినది.నంద్యాలజిల్లా వెలుగోడుకు చెందిన అన్నా చెల్లెలు కీర్తి,చరణ్ అన్నా చెల్లెలు శాంతిరాం మెడికల ఓ కాలేజి నందుకు భీఫార్మసీ కోర్సు చదువుతుంది సెలవులు అయిపోయినందున కీర్తిని మెడికల కాలేజి దగ్గర వదిలేయడానాకి ఇ చరణ్ బైక్ మీద వెలుగోడు నుండి బయలుదేరి శాంతిరాం మెడికల్ ర్వీసు రోడ్డు దగ్గర చేరేసరికి నంద్యాల నుండి బనగానపల్లెకుపోవు ఆర్టిసి బస్సు డీకొని కీర్తి అక్కడిక్కడే మృతి చెందినది చరన్ గాయాల పాలు అయ్యారు. నంద్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

: వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్పీబిందు మాధవ్

కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వ హించారు. వాల్మీకి చిత్ర పటానికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను , ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోమ్ గార్డ్ కమాండెంట్ ఎం. మోహాష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, నారాయణ, జావేద్ , ఆర్ ఎస్సైలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మహాకావ్యం సమస్త మానవాళికి ఆదర్శమని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్.చిట్టి నరసమ్మ పేర్కొన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, తదితరులు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం అన్నారు. ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది నడుచుకోవాలని, విద్యార్థి దశలో కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులను గౌరవించాలని, ఇంట్లో తల్లిదండ్రులను గౌరవించాలని పెద్దలను గౌరవిస్తూ సన్మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు అని తెలిపారు. వాల్మీకి రామాయణం నేటి తరానికి ఎన్నో స్ఫూర్తిదాయక అంశాలను తెలియజేస్తుందని అన్నారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుక దేవి, డాక్టర్ విజయానంద్ బాబు, యన్ న్.ఏస్.ఏస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అరుణ,ఎ. డి. ఎస్.అనిల్ కుమార్ రెడ్డి, ఏ. ఓ.లక్ష్మీ ప్రసన్న వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వాల్మీకి మహర్షి సన్నిధిలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రత్యేక పూజలు

- వేడుకలకు హజరైన పలవురు రాజకీయ నాయకులు

కోడుమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త ఃి
కోడుమూరు పట్టణంలో గురువారం జరిగిన శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోడు మూరు పట్టణంలో వెలసిన శ్రీ వాల్మీకి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు గావించారు. ముందుగా ఎమ్మెల్యే దస్తగిరికి స్థానిక వాల్మీకి సంఘం కమిటి సభ్యులు బలరామ్, హేష్,అంజనీకుమార్,రాజు,మధు,బుడ్డా మధు, సాలప్పలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను తిలకించారు. పోటీలల్లో గెలుపొందిన క్రీడా విజేతలకు ఎమ్మెల్యే ప్రొత్సాహక బహుమతులను అందజేశ

ారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు శ్రీ వాల్మీకి మహర్షికి జై జై అంటూ పెద్దు పెట్టున వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు కె.యి మల్లికార్జున గౌడ్, గంగాధర్ నాయుడు, ఎల్లప్పనాయుడు, కౌలుట్ల, బ్రీటీష్ రాముడు, అయ్యప్ప, బడెసా గౌడ్, ఎం.నారాయణరావు, మాల మహానాడు జిల్లా ప్రధానకార్యదర్శి మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.
శ్రీ వాల్మీకి మహర్షిని దర్శించుకున్న పలువురు రాజకీయ పార్టీల నాయకులు ఃి శ్రీ సీతారాముల కావ్య రూపకల్ప శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా స్వామి సన్నిధికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు దర్శించుకున్నారు. కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న,పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,లాయర్ ప్రభాకర్, సిపిఎం,సిపిఐ నాయకులు శ్రీ స్వామిని దర్శించుకున్నారు. అదే విధంగా కోడుమూరు వైసీపీ నియోజకవర్గ సమన్వ యకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కూడా శ్రీ వాల్మీకి మహర్షి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి,వైసీపీ శ్రేణులు క్రిష్ణారెడ్డి, లింగన్న,లింగమయ్య, లక్ష్మీప్రసాద్, హనుమంతు,రాఘవేంద్ర,కట్టెల శ్రీను, తదితరులు ఉన్నారు. శ్రీ స్వామి సన్నిధిలో రాత్రి వరకూ మహర